# ప్రజాశక్తి

మంగళవారం 19 డిసెంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా


## నేటి నుండి బాలోత్సవ్ పిల్లల పండుగ

- మూడు రోజులు అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- పోటీల్లో పాల్గొననున్న పదివేల మంది విద్యార్థులు
- నిర్వహణకు తొమ్మిది వేదికలు ఏర్పాటు

వార్త 8లో

టిడిపి, జనసేన మధ్య

## పొత్తుల కత్తులు!

- జనసేనకు బందరు ఎంపి, విజయవాడ పశ్చిమ?
- సీట్ల ఒప్పందంపై ఊహాగానాలు

**ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి**

2024 సార్వత్రిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై టిడిపి, జనసేన పార్టీ అధినేతల మధ్య చర్చలు మొదలయ్యాయి. జనసేనకు కేటాయించే నియోజకవర్గాల సీట్లపైన ఊహాగానాలూ మొదలయ్యాయి. తొలిదశలో కృష్ణాజిల్లా మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం, ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ అసెంబ్లీ సీట్లపై జనసేన గురిపెట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆయన ఇంటికి వెళ్లి కలిసిన టిడిపి అధినేత చంద్రబాబు రాష్ట్రంలో మొదటి విడతగా జనసేనకు 20 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు లోక్‌సభ స్థానాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినటుల తెలిసింది. అయితే ఆయా పార్టీల అధినేతల మధ్య చర్చలు సజావుగా సాగుతున్నాయని చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆయా నియోజకవర్గాల నుంచి టిడిపి టికెట్ ఆశావహులు మాత్రం తమ సీట్లు ఇతరులకు

కేటాయిస్తే పార్టీకి రాజీనామాలు చేస్తామనే సంకేతాలు అధినాయకులకు పంపుతున్నట్లు తెలుస్తోంది. అధినాయకులు ఒక అవగాహన వస్తున్నా క్షేత్రస్థాయి నేతలు మాత్రం ఒకే వరలో ఇమిడే పరిస్థితి కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2009, 2014ల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా మచిలీపట్నం పార్టమెంట్ నియోజకవర్గం నుంచి మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ వరుసగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసిపి గాలిలో నారాయణ ఓటమిపాలయ్యారు.ఈ పార్లమెంట్ నియోజకర్గానికి టిడిపి ఇన్చార్జిగా ఉన్న నారాయణ తిరిగి టిడిపి టికెట్‌ను ఆశిస్తున్నారు. వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయమనే దీమాను వ్యక్తం చేస్తున్నారు. అయితే తాజాగా టిడిపి అధినేత చంద్రబాబు...పవన్ కళ్యాణ్‌తో జరిపిన చర్చల్లో ఈ సీటును జనసేనకు కేటాయించారని వూహాగానాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సీటు ఆశిస్తున్న కొనకళ్లకు ప్రత్యామ్నాయం ఎలా చూపుతారన్నది పార్టీ కార్యకర్తలకు అంతుచిక్కడం లేదు. అలాగే విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్‌ను టిడిపి నాయకులు, మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్నతోపాటు ఆ పార్టీ నేతలు జలీల్‌ఖాన్, నాగుల్ మీరా, బేగ్ ఆశిస్తున్నారు. సీటు తమకే వస్తుందని చెప్పుకుంటున్నారు. అయితే ఈ సీటు జనసేనకు కేటాయించారని వూహాగానాలు వెలువడటం వారిని కలవరానికి గురిచేస్తోంది. మరోపక్క జనసేన అభ్యర్థిగా తనకు సీటు ఖాయమని ఆ పార్టీ నాయకులు పోతిన మహేష్ ప్రచారం చేసుకోవడం కూడా టిడిపి టికెట్ ఆశావహులకు మింగుడుపడటం లేదు. క్షేత్రస్థాయిలో సీట్ల కేటాయింపులపై నేతల మధ్య చోటు చేసుకున్న విబేధాలను టిడిపి, జనసేన పార్టీలు అధిగమించి ఎలా ముందుకు వెళతాయో వేచి చూడాల్సి ఉంది.

## ఆ నలుగురు ఎవరు?

- మార్పులపై సిఎం జగన్ కసరత్తు ముమ్మరం
- వైసిపి సిట్టింగుల్లో ఆందోళన !

**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లాలో నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాల్లో మార్పు ఉండొచ్చనే చర్చ వైసిపి నేతలు, కార్యకర్తల్లో జరుగుతోంది. ఎవరు ఆ నలుగురు అనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. దీంతో అధికార పక్షమైన వైసిపి శ్రేణుల్లో గుబులు మొదలైంది. రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై ఆ పార్టీ పెద్దలు గత కొంత కాలంగా కసరత్తు ముమ్మరం చేశారు. అందులో భాగంగా కొంత మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాల మార్పుతోపాటు కొందరిని పక్కన పెట్టాలనే ఆలోచనలు చేస్తున్నట్లు ఆ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. ఆ మేరకు 2024 సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 82 నుంచి 85 మంది వరకు సిట్టింగ్ ఎమ్మెల్యేల జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం. వీరిలో కొందరిని పార్లమెంట్‌కు, కొందరిని ఒక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి మార్చాలని చూస్తున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ జిల్లాలో కూడా ఈ పరిణామాలు చోటు చేసుకోకున్నాయి. దాదాపు నాలుగురైదుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలిసింది. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఆందోళనలు మొదలయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజవర్గాలు ఉన్నాయి.



2019 జరిగిన ఎన్నికల్లో తిరువూరు నుంచి రక్షణ నిధి, మైలవరం నుంచి వసంత కృష్ణప్రసాద్, నందిగామ నుంచి మొండితోక జగన్‌మోహన్ రావు, జగ్గయ్యపేట నుంచి సామినేని ఉదయభాను, విజయవాడ పశ్చిమ నుంచి వెలంపల్లి శ్రీనివాస్, విజయవాడ సెంట్రల్ నుంచి మల్లాది విష్ణు వైసిపి నుంచి గెలుపొందగా, విజయవాడ తూర్పులో గద్దె రామ్మోహన్ రావు టిడిపి నుంచి గెలిచారు. అంటే 6 నియోజక వర్గాలు వైసిపి, 1 టిడిపి కైవసం చేసుకున్నాయి. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి ఇన్చార్జుల మార్పు జాబితాలో ఉన్న ఆ నలుగురు ఎవరనేది దానిపైన ఆ పార్టీ శ్రేణుల్లో విస్తృత స్థాయిలో చర్చించుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే నిర్వహించిన అనంతరం సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఈ జాబితాను సిద్ధం చేసినట్లు తెలిసింది.

## ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భద్రత

- ఎన్‌టిఆర్, కృష్ణా కలెక్టర్లు డిల్లీరావు, రాజారావు
- స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు

**ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) :** ఎన్‌టీఆర్ జిల్లాలో 2019 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు ఆరోగ్య శ్రీ పథకం కింద వివిధ రకాల చికిత్సలు, శస్త్రచికిత్సలకు వందల కోట్లు ఖర్చు చేసినట్లు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం, ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ.. కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం

విజయవాడలో ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ డిల్లీరావు, చిత్రంలో ఎంఎల్‌ఎలు విష్ణు, వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, శ్రీశైలజారెడ్డి, దుర్గ

ప్రారంభించారు. విజయవాడ కలెక్టరేట్ నుండి ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ కింద ఇప్పటి వరకు జిల్లాలో రూ.427 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 5,36,592 కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సేవల వ్యయ పరిమితిని ప్రభుత్వం రూ.25 లక్షలకు పెంచడం ద్వారా నూతన అధ్యాయం మొదలైందన్నారు. ఎంఎల్ఏ వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కషిచేస్తున్నారన్నారు. విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కేన్సర్ వంటి వాటికి పూర్తిస్థాయిలో చికిత్స లభించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్ ఛైర్మన్ పి.గౌతమ్ రెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త జె.సుమన్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ టి.జమల పూర్ణమ్మ, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి శ్రీకాంత్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం.శివరామకష్ణ, రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ వైస్ ఛైర్మన్ డా. డేనియల్, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, ఎ.శ్రీశైలజారెడ్డి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వైద్యాధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మచిలీపట్నం కలెక్టరేట్ నుండి కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఆరోగ్యశ్రీ కార్డులు 5 లక్షల 17 వేల 563 ఉన్నాయని, ఆరోగ్యశ్రీ వైద్య సేవలు

(మిగతా 6లో)

మచిలీపట్నంలో ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ రాజారావు, చిత్రంలో ఎస్‌పి జాషువా, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి,

అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, చిత్రంలో హారిక, ఎంఎల్‌ఎ సింహాద్రి

## రూ.1.50 కోట్లతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి : డిప్యూటీ సిఎం కొట్టు

వార్త 6లో

విజయవాడలో ప్రదర్శన చేస్తున్న అంగన్వాడీలు

## సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె

ఏడో రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

(వార్తలు లోపలి పేజీల్లో)

మచిలీపట్నంలో ధర్నాచేస్తున్న అంగన్వాడీలు

# సిమెంట్ బల్లలు ఏర్పాటు

ఏర్పాటు చేసిన సిమెంటు బల్లలు

**ప్రజాశక్తి - విస్సన్నపేట :** విస్సన్నపేట మండలం లోని తాతకుంట్ల గ్రామంలో కొదు మూరు విష్ణువర్ధన్ రావు సిమెంటు వ్యాపారి. గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా ఉండేం దుకు ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సుమారు రూ.40 వేల వ్యయంతో సిమెంట్ బల్లలు తయారు చేయించి గ్రామంలో ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో తాకకుంట్ల గ్రామ వైసిపి అధ్యక్షులు కాలేశా పార్టీ నాయకులు పాపారావు తదితర గ్రామ పెద్దలు పాల్గొని ఆయనను అభినందించారు.

# ఏపుగా పెరిగినా పూత లేదు

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

**ప్రజాశక్తి - గంపలగూడెం:** మొక్కలు చూస్తే ఏపుగా పెరిగాయి... చూస్తే పూతే లేదు అని మిర్చి రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా శ్రీరామ్ గోపాల్ నర్సరీలోని నాశిరకం మిర్చినారు వల్ల అని రైతులు వాపోతున్నారు. ఈ మేరకు తహశీల్దార్‌కు సోమవారం రైతులు వినతిపత్రం అందజేశారు. వివరాల పరిశీలిస్తే... సొబ్బాల గ్రామంలో ఉన్న శ్రీరామ్ గోపాల్ నర్సరీలో రెడ్‌నాట్ ప్లస్ 1122 అనే రకం మిర్చినారును 20 మంది రైతులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. అన్ని పెట్టుబడులూ పెట్టి లక్షల్లో నష్టపోయినట్లు పేర్కొన్నారు. తమకు మిర్చినారు యాజమాన్యం నుండి నష్టపరిహారం ఇప్పించాలని ఈ సందర్భంగా కోరారు. సదరు అర్జీలను మీకోసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, స్థానిక సిఐటియు మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు, మల్లవరపు కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని స్థానిక ఆర్సిఎం చర్చి అనుబంధ సంస్థ అయిన ఇన్సెంట్ ది పాల్ సొసైటీ ఆధ్వర్యంలో రెవరెండ్ ఫాదర్ జి.జయరాజ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ రామ్ బద్రినారాయణ ఆర్థిక సహాయంతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మేరీ ఆంథోని, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చీరలు పంపిణీ :** ఆధ్యాత్మిక సేవలో ఉన్న మహిళలకు శ్రీరామ్ వివేక్, రాధా దంపతులు ధనుర్మాసం సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. పవిత్ర ధనమాసం సందర్భంగా ఆధ్యాత్మికంగా స్వామి అమ్మవారి సేవలో ఉన్న మహిళా భక్తులకు శ్రీరామ్ వివేక్, రాధా రాణి దంపతులు సాం ప్రదాయంగా చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వివేక్ రాధా రాణి దంపతులు మాట్లాడారు.స్థానాచార్యులు రంగబాబు పాల్గొన్నారు.

# యువ కవి హనుమంతరావుకు అరుదైన గౌరవం

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన యువకవి లింగనబోయిన హనుమంతరావుకి అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్లో 21 ప్రపంచ రికార్డులు సాధించిన ఐఎస్ఒ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదికపై ఈ నెల 17న 30 గంటల 30 నిమిషాల 30 సెకండ్లు పాటు జరిగే ప్రపంచస్థాయి కవి సమ్మేళనంలో పాల్గొని సామాజిక అంశంపై (సమాజాన్ని మేల్కొలుపు) కవిత పఠించినందుకు గానూ శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ప్రోగ్రాం జాతీయ కన్వీనర్ కొల్లి రమాదేవి చేతుల మీదుగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్నారు.

# కంటిచూపు నిర్ధారణ పరీక్షలు

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** విజయవాడ మాక్సీ విజన్ వారి సహకారంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో కొండపల్లిలోని క్రాంతి హై స్కూల్‌లో సుమారుగా 600 మంది చిన్నారులకు కంటి చూపు నిర్ధారణ పరీక్షలు చేసి దృష్టి లోపం ఉన్న వారికి తగు జాగ్రత్తలు తెలియజేసి, వారు తీసుకోవలసిన ట్రీట్మెంట్, చిన్నారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిఏటి వైస్ చైర్ పర్సన్ లయన్ చెన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి, లయన్ డి.వి.ఎన్ సుధాకర్, క్లబ్ అధ్యక్షులు లయన్ అనుమాటి చెన్నయ్య, కోశాధికారి లయన్ వల్లూరు యుగంధర్, అలాగే పాఠశాల అధినేతలు వెనిగళ్ళ మురళీ మోహన్, అమ్మాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నిరసన ప్రదర్శన

## హోరెత్తిన నినాదాలు - ఉద్యమం ఉధృతం

**ప్రజాశక్తి - విజయవాడ :** అంగన్‌వాడీల నిరవధిక సమ్మె 7వ రోజుకు చేరింది. విజయవాడ రైల్వే స్టేషన్ నుండి ధర్నా చౌక్ వరకు నగరంలోని వందలాది అంగన్‌వాడీలు సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీలు చేసిన నినాదాలు హోరెత్తాయి. అనంతరం సమ్మెనుద్దేశించి ఎ.పి.అంగన్‌వాడీ వర్కర్స్& హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డి.వి.కృష్ణ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి భేషజాలకు పోకుండా అంగన్‌వాడీ యూనియన్ నేతలను చర్చలకు పిలిచి తక్షణమే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, లేనట్లయితే ఉద్యమం ఉధృతం అవుతుందని అన్నారు. అంగన్‌వాడీల సమ్మె విజయ వంతంగా జరుగుతోందని అన్నారు. లబ్ధిదారులైన గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రుల నుండి మద్దతు లభిస్తోంది. తెలంగాణా కంటే రూ.1000 వేతనం అదనంగా ఇస్తామని వాగ్ధానం చేసి నాలుగున్నర సంవత్సరాలైనా అయినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమయం చాలలేదా అని ప్రశ్నించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మె అణచివేతకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని, విచ్ఛిన్నం చేయటానికి ఉద్యోగుల మధ్య వైరుధ్యాలు సృష్టిస్తోందని అన్నారు. ర్యాలీ అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి 7వ రోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.గజలక్ష్మి, సుప్రజ, కోశాధికారి ఎస్.జైనీ రతన్‌కుమారి, సిఐటియు ఎన్.టి.ఆర్. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్. శ్రీనివాస్, విజయవాడ నగర నాయకులు కె.దుర్గారావు, జిల్లా నాయకులు యం.యన్.పాత్రుడు, టి.ప్రభుదాస్, యూనియన్ విజయవాడ నగర నాయకులు యల్లారాణి, ఎ.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు :** తిరువూరు ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నాగరాజు మద్దతు ఇచ్చి మాట్లాడారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న కనీసం తమ సమస్యలను కూడా పట్టించుకునే పరిస్థితి ఈ ప్రభుత్వాలకు లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తిరువూరు మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు ఎ.కొండూరు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు ఆకుల రవి పంతగాని శ్రీనివాసరావు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు. మండలంలో 51 కేంద్రాలు ఉన్నాయి. గ్రామ సచివాలయాల అధికారులు అంగన్వాడీ కేంద్రాలు తాళాలు బదలగొట్టి స్వాధీనం చేసుకున్నారు నుంచి సమ్మె చేస్తున్న అంగన్వాడీలు సమ్మెను విచారణ చేస్తున్న అధికారులు ఏ ఒక్క అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులు తీసుకురావడానికి ప్రయత్నించిన తల్లిదండ్రులు తాత్కాలిక సిబ్బందికి పిల్లల్ని పంపించడానికి నిరాకరిస్తున్నారు. సచివాలయం సిబ్బందిని కూడా అంగన్వాడీ నిర్వహణ బాధ్యతల నుండి తొలగించాలని కోరుతున్నారు. 9 గంటలకు ప్రారంభం కావలసిన అంగన్వాడీ కేంద్రాలు మండలంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలకు 12 గంటల నుంచి రెండు గంటల మధ్య సిబ్బంది చేరుకొని ఆ కేంద్రాల్లో ఏమేమి ఉన్నాయి వస్తువుల్ని పరిశీలిస్తున్నారు. ఒక్క అంగన్వాడీ కేంద్రంలో కూడా విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక పోయారని సచివాలయం సిబ్బందిపై మండల స్థాయి అధికారులు మండిపడుతున్నారు. **తిరువూరు :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఏడు రోజులుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం తిరువూరు ఆర్డీవో కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్దఎత్తున ధర్నా చేశారు. ఆందోళనకు మద్దతు తెలిపిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు మాట్లాడారు. అనంతరం ఆర్డీఓ మాధవికి వినతిత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు పి.పద్మావతి, ఎన్.నాగమణి, చిట్టెమ్మ, ఉషా, సిఐటియు తిరువూరు మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఏ.కొండూరు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు ఆకుల రవి, పంతగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** అంగన్వాడీపై నిర్బంధం ఆపాలంటూ సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో మూడు మంత్రాల శ్రామిక భవన్ నుండి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు నగర కార్యదర్శి ఇవి నారాయణ అల్యూమినియం రేకు మట్న వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి.దుర్గారావు అధ్యక్షులు ఎస్.అమరేంద్రరావు హైద్రాబాద్ అధ్యక్షురాలు కె.శేషుమని విక్రం లక్ష్మి ఉష రమాదేవి విజయలక్ష్మి, 50 డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మట్టి లిఫ్ట్ కార్మిక సంఘం నాయకులు కె.సూరిబాబు రాజు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** అంగన్వాడీ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరవధిక సమ్మె 7వ రోజుకు చేరిన సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో ఆఫీసు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఇబ్రహీంపట్నం తహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలకొట్టడంపై చర్యలు తీసుకోవాలంటూ ఎస్సై పాపారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడారు. సమ్మెకు మద్దతు ప్రకటించిన టిడిపి మండల అధ్యక్షుడు రామినేని రాజా, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఇబ్రహీంపట్నం సెక్టార్ లీడర్స్ బుల్లిమ కుమారి సామ్రాజ్యం విజయలక్ష్మి ఈలప్రోలు సెక్టార్ లీడర్స్ నిర్మల శాంతి శ్రీ పాల్గొన్నారు.

**మైలవరం :** అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మె సోమవారం ఏడో రోజుకు చేరుకుంది. మైలవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లతో తాళాలు పగలగొట్టించటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జి.కొండూరు మండల కార్యదర్శి బాలకష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పుష్పకుమారి, సిహెచ్.శారద, మాణిక్యం, మేరీ కుమారి, లక్ష్మి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **నందిగామ :** పోలీసులు భారీగా మెహరించి బందోబస్తు పెంచటంతో నందిగామలో సోమవారం అంగన్వాడీ వర్కర్స్ ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఆర్‌డిఒ కార్యాలయం ముట్టడికి అంగన్వాడీ వర్కర్స్ పిలుపునివ్వడంతో పోలీసులు భారీగా మెహరించారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల నుండి సుమారు వెయ్యి మందికి పైగా అంగన్వాడీ కార్యకర్తలు నందిగామ ఆర్‌డిఒ కార్యాలయం వద్దకు తరలివచ్చారు. కార్యాలయం లోపలికి రావడానికి ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకోవడంతో సాయంత్రం వరకు ఉద్రిక్తంగా ఆందోళన కొనసాగింది. ఆర్‌డిఒ కార్యాలయం నుంచి గాంధీ సెంటర్, భారత్ టాకీస్ సెంటర్, పాత బస్టాండ్ సెంటర్, మెయిన్ బజార్ మీదుగా గాంధీ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన ముందుకు సాగింది. నందిగామ ఆర్‌డిఒకు వినతిపత్రం ఇవ్వటానికి ఆర్డిఒ కార్యాలయం లోపలికి వెళ్లటానికి అంగన్వాడీ వర్కర్స్ తోసుకు రావడం తో పోలీసులు అడ్డుకున్నారు. ఎట్టకేలకు 25 మంది అంగన్వాడీ నాయకులు, సిఐటియు నాయకులకు అనుమతించారు. ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. నందిగామ ఆర్‌డిఒ సాయిబాబుకు వినతిపత్రం అందజేసి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ లు వివరించారు. అంగన్వాడీ వర్కర్స్ ను ఉద్దేశించి సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎ.కమల, కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమ్మోలు సైదులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించక పోతే ఆందోళన దశలవారీగా మరింత ఉద్రతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, సోమెజు రామనాథం, తదితరులు సంఘీభావం తెలిపారు.

విజయవాడలో...

వన్‌టౌన్‌లో...

ఇబ్రహీంపట్నంలో...

మైలవరంలో...

నందిగామలో...

తిరువూరులో...

విస్సన్నపేటలో...

## అంగన్వాడీ సెంటర్లను కాపాడుకోవాలి : ఐద్వా

**విజయవాడ :** ఐక్యంగా నిలిచి అంగన్‌వాడీ సెంటర్లను కాపాడుకోవాలని భవిష్యత్‌లో వాటిని ప్రభుత్వాలు తొలగించే ప్రమాదం లేకపోలేదని ఐద్వా నగర అధ్యక్షులు కాజ సరోజ అన్నారు. 28వ డివిజన్ భాను నగర్‌లో అంగన్‌వాడీ సెంటర్ల సంబంధిత లబ్ధిదారులు, పిల్లలతో సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లను కాపాడుకోవడానికి ప్రజలందరూ ఐక్యంగా నిలవాలని కోరారు. ఈ కేంద్రాల ద్వారా మన పిల్లలు సురక్షితంగా ఉండటమేగాక, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఎంతో ఉపయోగకరండా ఉందని అన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కుయుక్తులను తిప్పికొట్టాలని కోరారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. వారి న్యాయమైన సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు నివ్వడమే గాక అంగన్‌వాడీ సెంటర్లను కాపాడుకుంటామని లబ్ధిదారులు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె ఆషా, స్థానిక నాయకులు ధనలక్ష్మీ, మంగ, లక్ష్మీ కుమారి పాల్గొన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా, సెంటర్ల తాళాలను బలవంతంగా పగలకొడితే సదరు లబ్ధిదారుల నుంచి తీవ్ర ప్రతిఘన ఎదుర్కోవాల్సి వస్తోందని సిఐటియు తూర్పు సిటీ నాయకులు బత్తుల చిన్నారావు హెచ్చరించారు. కృష్ణలంక 22వ డివిజన్ బ్రమరాంభపురం అంగన్‌వాడీ ఆఫీసు తాళాలు పగలకొట్టడానికి స్థానిక సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులు రావడంతో లబ్ధిదారులతో పాటు సిఐటియు నాయకులు అడ్డుకున్నారు. సమస్యలను పరిష్కరించడానికి చేతకాని ఈ ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లను తాళాలు అడ్డగోలుగా పగులగొట్టమని అధికారులు ఆదేశాలి స్తుండటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తాండవకృష్ణ, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

- రూ.16 లక్షల విలువైన 263 గ్రాముల బంగారం రికవరీ

**ప్రజాశక్తి-మొవ్వ :** బీహార్‌కు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను కూచిపూడి ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అరెస్టు చేసినట్లు గుడివాడ డిఎస్‌పి పి.శ్రీకాంత్ తెలిపారు. సోమవారం కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి శ్రీకాంత్ కేసు పూర్వాపరాలను వివరించారు. ఈ ఏడాది మార్చి 28వ తేదీన కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదపూడి గ్రామశివారులో గుర్తు తెలియనిఇద్దరు వ్యక్తులు ఇంటిలోనికి ప్రవేశించి ఇంటిలో ఉన్న మహిళకు మాయ మాటలు చెప్పి బంగారు, వెండి వస్తువులకు మెరుగుపెడతామని నమ్మబలికారన్నారు. ఆమె వద్ద నుండి బంగారు వస్తువులు మెరుగుపెట్టే నెపంతో తీసుకుని వాటిని నీటిలో వేసి కొంచెం పసుపు తీసుకురమ్మని ఆమె ఇంటిలో నుండి వచ్చేలోపే బంగారు వస్తువులతో ఉడాయించారన్నారు. ఈ ఘటనపై కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీస్ శాఖ జిల్లా ఎస్‌పి పి.జాషువ ఆదేశాలు మేరకు గుడివాడ డియస్‌పి పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో, పామర్రు సిఐ వి.సుభాకర్ దిశ నిర్దేశకత్వంలో కూచిపూడి ఎస్.ఐ డి.సందీప్, సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి కేసును చేదించారన్నారు. దర్యాప్తులో భాగంగా ఆదివారం సాయంత్రం కూచిపూడి శివారు బార్లపూడి రోడ్డులోని పెట్రోలు బంకు వద్ద బీహార్ రాష్ట్రం, బాదల్‌పూర్ జిల్లాకు చెందిన దీపక్‌కుమార్, జగనాద్‌సాహూ అనే ఇరువురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. కృష్ణా, ఎన్‌టిఆర్, కోనసీమ మూడు జిల్లాలో 6 నేరాలు చేసినట్లు నిందితులు విచారణలో అంగీకరించారన్నారు. వీరిపై 2003లో అమలాపురం, రామచంద్రాపురంలో 2014లో తెలంగాణా రాష్ట్రం, హైదరాబాద్‌లో పలుకేసులు ఉన్నాయన్నారు. వీరి వద్ద నుండి 6కేసులకు సంబందించి రూ.16 లక్షలు విలువైన 263 గ్రాముల బంగారంతో పాటు ఒక బైక్ 4 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి పి. శ్రీకాంత్ వివరించారు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేదించడంలో సత్తాచాటిన కూచిపూడి ఎస్ఐ డి.సందీప్ సహా ఇతర సిబ్బందిని జిల్లా ఎస్‌పి జాషువా అభినందించినట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో సిఐ వి.సుభాకర్, ఎస్ఐ డి.సందీప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని వడ్లమన్నాడు గ్రామం లో పెన్నేరు అన్నపూర్ణ వెంకట విమల ( 42)ఉరి వేసుకొని మతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెన్నేరు అన్నపూర్ణ వెంకట విమల,వీర వెంకట రామ్మోహన్‌లకు 24 సంవత్సంాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. ఆమె అత్త పెన్నేరు లక్ష్మి నాంచారమ్మ, భర్త కలిపి ఆమెను ఆర్థిక ఒత్తిళ్లకు గురి చేయటంతో ఆమె మనస్థాపం తో ఆత్మహత్య కు పాల్పడి నట్లు మతురాలి తల్లి నాగరాజకుమారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గుడివాడ రూరల్ సిఐ ఏసుబాబు, గుడ్లవల్లేరు ఎస్సై జి సత్యనారాయణలు సోమవారం ఉదయం సంఘటనా స్థలానికి వెళ్లి మతురాలిని గుడివాడ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. భర్త రామ్మోహన్ చేపల చెరువులో నష్టాలు రావడంతో అప్పుల పాలుకాగా డబ్బుల తీసుకురమ్మని ఒత్తిడికి గురి చేయడంతో ఈ సంఘటన జరిగిందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** పేదలకు సహాయం చేయడంలోనే మానవత్వం ఉంటుందని, సమాజంలో అందరూ సమానమేనని పేదలకు సహాయం చేస్తే భగవంతుని దీవెనలు ఎప్పుడూ ఉంటాయని చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి అన్నారు. సోమవారం గ్రామంలో కేర్ అండ్ షేరింగ్ సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ మాట్లాడుతూ షేరింగ్ అండ్ కేరింగ్ సంస్థ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని, మరిన్ని కార్యక్రమాలు చేయాలని అన్నారు. అలాగే చోరగుడి గ్రామాభివద్ధి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కత్తిక నాగేశ్వరావు, విశ్రాంత ఉపాధ్యాయులు హసన్ అహ్మద్, సేలం రాజా పాల్, టిడిపి నాయకులు కందిమళ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై మినుము విత్తనాలు పంపిణీ

**ప్రజాశక్తి-పెడన :** ఆరుతడి పంటల్లో ఒకటైన మినుము పంటకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలను అందిస్తున్నారని, వీటిని మండలం లోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చేవేంద్ర గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు మినుము విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా 2000 హెక్టార్లలో మిముసుపంట పూర్తిగా దెబ్బతిదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిబిఎన్ 8 రకం విత్తనాలను 80 శాతానికి సబ్సిడీ పోను కేవలం 20 శాతం మాత్రమే రుసుము తీసుకుంటుంన్నా మన్నారు. మార్కెట్ విలువ క్వింటా రూ. 13800 ఉండగా కేవలం 2760 రూపాయలకే ఇస్తున్నా మన్నారు. విత్తనాలు కావలసిన రైతులు పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులతో దగ్గర్లో ఉన్న ఆర్బిఐ సెంటర్ కు వెళ్లి వారి పేర్లు నమోదు చేసుకుని విత్తనాలు తీసుకోవాలని తీసుకోవాల్సిన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉచ్చ భాస్కరరావు, గరికిపాటి రామానాయుడు, ఎంపీటీసీ సభ్యులు అందే నరసింహారావు, ఏఈఓ ఐ దుర్గ భవాని పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** విద్యుత్తు ఎంతో విలువైనదని వధా కాకుండా పొదుపుగా వాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుపుకుంటున్నామన్నారు. విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా చేయవచ్చని, సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడుకోవాలని, తద్వారా 60 శాతం పైగా విద్యుత్తును ఆదా చేసుకోవచ్చున్నారు. నేటి సత్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి, తదితరులు

సంకల్పం రేపటి వెలుగులకు సాకారం అవుతుందన్నారు. కరెంటు ను ఆదా చేసి భావితరాలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీవో ఎం వాణి, సి పి డి సి ఎల్ భాస్కరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అదనపు పనిభారం సరికాదు : ప్యాప్టో

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) :** అంగన్వాడీలో చదువుతున్న పిల్లల్ని ప్రాథమిక పాఠశాలలకు ఆటాచ్ చేసి, పిల్లలతో పాటు మిడ్ డే మీల్ పెట్టాలని చెప్పడాన్ని తామంతా వ్యతిరేకిస్తున్నామని ఉపాధ్యాయ సంఘాల సమైక్య నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు కు వినతి పత్రం అందజేశారు. డిసెంబర్ 12వ తేదీ నుంచి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెలోకి వెళ్లిన విషయం తెలిసిందేనని దీంతో అంగన్వాడీలో చదువుతున్న పిల్లల్ని ప్రాథమిక పాఠశాల లకు ఆటాచ్ చేసి, ఆయా పాఠశాలల పిల్లతో పాటు మధ్యాహ్న భోజనం పెట్టాలని చెప్పడాన్ని ప్యాప్టో తరుపున వ్యతిరేకిస్తున్నామన్నారు. అలాగే పిల్లలకి మిడ్ డే మీల్ పెట్టినందుకు అయ్యే ఖర్చు ఎక్కడినుంచి తీసుకురావాలో చెప్పలేదన్నారు. ప్రాథమిక పాఠశాలలో చాలా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలు గా నడుస్తున్నాయని ఇప్పటికి ప్రాథమిక పాఠశాలలో బోధ నేతర పనులు విపరీతంగా ఉన్నాయని, ఇదే భారంగా ఉంటే ఇప్పుడు అంగన్వాడి పిల్లల పని అదనపు భారమవుతుందన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఫ్యాప్టో కష్ణాజిల్లా శాఖ చైర్మన్ బి.లంకేష్, సెక్రటరీ జనరల్ డి.అశోక్ కుమార్ ,కో - చైర్మన్ ఎం.రాజేష్, కార్యవర్గ సభ్యులు జె.లెనిన్ బాబు సాంబశివరావు లు ఉన్నారు.

## పలుచోట్ల 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ'

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ తెలిపారు. సోమవారం అవనిగడ్డ లోని వైశ్య కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి-జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గత తెలుగుదేశం ప్రభుత్వం లో చేసిన అభివద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బాబు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు ఎలవర్తి ఆది, వేకనూరు గ్రామ ఉపసర్పంచ్ తుంగల మురళీకష్ణ, బండి రాఘవ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** టిడిపి నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ గారి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం కంకిపాడు 181,182బూత్‌లలో సోమవారం జరిగింది. తెలుగుదేశం నాయకులు ఏనుగ జయ ప్రకాష్ ,కొండా నాగేశ్వరరావు, నీరుకొండ సుబ్బారావు పాల్గొన్నారు.

## లక్ష్యంతోనే ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ :** కాలానుగుణంగా విద్యార్థులు కేరీర్ ను తీర్చిదిద్దుకోవాలన్ని మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. హనుమాన్ జంక్షన్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ,రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నాడు స్థానిక అప్పనవీడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి తోట పుష్పవతి అధ్యక్షతన కెరియర్ గైడెన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మారుబోయిన మాట్లాడుతూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మానవతా అధ్యక్షులు కూరెళ్ళ సుభాచారి, సెక్రటరీ కళ్ళేపల్లి నారాయణరావు, వడ్డీ రాజేశ్వరరావు, లలితా కామేశ్వరి, గంట ఇందిరా దేవి, కొట్నాని రామ చంద్రరావు, జన్యావుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు : డిఎస్‌పి

**ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్:** పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని గన్నవరం డి.ఎస్.పి జయసూర్య అన్నారు. సోమవారం హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనికీల్లో బాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను పరిశీలించి అలాగే సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎటువంటి ఉపేక్షించేది లేదని తెలిపారు. రానున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకొని రౌడీలను పోలీస్ స్టేషన్ ల వారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు నవీన్ నరసింహమూర్తి, సబ్ ఇన్స్పెక్టర్ అన్నాబత్తుల దుర్గ లక్ష్మి జనార్ధన్, ఎస్ ఐ 2 తాళం తిరుమలరావు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** స్పందన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో శ్రద్ధ వహించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి లతో కలిసి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని కాబట్టి స్పందన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో సానుకూలంగా పరిష్కరించాలన్నారు. డి ఆర్ డి ఏ డ్వామా పిడి లు పిఎస్ ఆర్ ప్రసాద్, సూర్యనారాయణ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, డిపిఓ నాగేశ్వర్ నాయక్,ముడావిసి రాజ్యలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి, ఏపీ ఎంఐపి పిడి విజయలక్ష్మి ,పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ ఆర్.వెంకట్రావ్ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయంలో సోమవారం శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల దివ్య కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా మేళ తాళాలతో శ్రీ అమ్మవారి మహా మండపం ధర్మపదం దగ్గర స్వామివారి కల్యాణ ఏర్పాట్లు జరిగాయి. షష్ఠి సందర్భంగా యాత్రికులు సుబ్రమణ్య స్వామి వారి కల్యాణంను నందు విశేషంగా పాల్గొన్నారు.

## 50వ డివిజన్‌లో వైసిపి కార్యక్రమం

జెండా దిమ్మ ఆవిష్కరించిన ఎంఎల్‌ఎ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పశ్చిమ నియోజక వర్గం లోని 50వ డివిజన్‌లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్య క్రమం సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు 50వ డివిజన్‌లో సోమవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇన్‌ఛార్జ్ బంక విజయ, శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, పీత మోహన్‌రావు, సైకం సాయిబాబు, బంక శివ, రవూఫ్, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

పాలకమండలి సభ్యులతో ఎంఎల్‌ఎ వెలంపల్లి

## నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలోని వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలో గల శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణస్వీకార మహోత్సవం సోమవారం ఆలయంలో జరిగింది. ఈ సందర్భంగా పశ్చిమ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు హాజరై, పాలకమండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన వారిని అభినందించారు. దేవాలయానికి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ చూడాలని, దేవాలయ పవిత్రతను సంరక్షిస్తూ, దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ శ్రీనివాసరావు, అధికారులు, కార్పొరేటర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాశక్తి - తిరువూరు :** కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ డైరీ) తిరువూరు చిల్లింగ్ సెంటర్‌లో అమరావతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సోమవారం ప్రారంభించారు. ఈ క్యాంపులో న్యూరాలజీ (నాడి వ్యవస్థ), ఆర్థోపెటిక్ అండ్ స్పైన్, ఎముకలు, వెన్నుముక, దంత వైద్యులు, కార్డియాలజిస్ట, టుడిఎకో, ఈసీజీ, బిపి, షుగర్ తదితర పరీక్షలు పాడి రైతులకు, సంఘాల అధ్యక్షులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడంతో పాటు, వారి దైనందిన జీవితంలో అనారోగ్య సమస్యల నుండి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. పాడి రైతులకు ఏ కష్టం వచ్చినా కష్ణ మిల్క్ యూనియన్ మాత్రమే అండగా ఉంటుందన్నారు.

# స్నేహా పౌల్ట్రీ నిలిపేయాలని వినతి

**విస్సన్నపేట :** విస్సన్నపేట మండలంలోని వేమిరెడ్డిపల్లి పంచాయతీ శివారు నర్మదా నగర్‌లో నిర్మిస్తున్న స్నేహ పౌల్ట్రీ ఫారం నిర్మాణాన్ని నిలిపేయాలని తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో స్థానికులు వినతిపత్రం ఇచ్చారు. ఈ వినతి పత్రానికి స్పందిస్తూ తిరువూరు ఆర్‌డిఒ మాట్లాడుతూ పౌల్ట్రీ పనుల గురించి ఆరాతీసి, ఆ పౌల్ట్రీ వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు, గ్రామస్తులు మండ్రు ఆనందరావు, వెంకటకష్ణ, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకట నరసయ్య పాల్గొన్నారు. **(ప్ర.వి)**

ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

# అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తాం : సిఐ కృష్ణ

**ప్రజాశక్తి - భవానీపురం :** భవానీపురం స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అసాంఘీక శక్తుల ఆట కట్టిస్తామని భవానీపురం సిఐ వి.కృష్ణ తెలిపారు. ఇటీవల భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన సోమవారం స్టేషన్‌లో మీడియాతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లపై అర్ధరాత్రి సమయాల్లో అనుమతులు లేకుండా పుట్టినరోజు వేడుకల పేరుతో టపాసులు కాల్చడం, హడావుడి సష్టిస్తే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వారు ఇళ్లలో మాత్రమే వేడుకలు చేసుకోవాలని కోరారు. బార్ షాపులు, బార్లు వారికి కేటాయించిన సమయంలోనే తెరవాలని కోరారు. రోడ్లపై ఇష్టం వచ్చినట్లు ఎక్కడబడితే అక్కడ మద్యం సేవిస్తే అలాంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందన్నారు. గంజాయి గ్యాంగ్ పైన నిఘా పెట్టామన్నారు. మహిళల పట్ల ఈవ్ టీజింగ్ చేసే వారిపైన, పేకాట ఆడే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి వ్యసనానికి యువత బలికావద్దని కోరారు. తమ స్టేషన్ పరిధిలో కొంత మేర సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ లోటు భర్తీ చేస్తామని తెలిపారు. రాత్రి సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ అవసరమైన ప్రాంతాల్లో బీటు సిబ్బందిని పెంచి తగు జాగ్రత్త తీసుకుంటామన్నారు. ఈనెల 17వ తేదీ ఆదివారం భవానీపురంలో ఓ వివాహ వేడుకల నేపథ్యంలో కొన్ని వాహనాలకు పోలీస్ సైరన్ పెట్టుకొని దుర్గగుడి ఫ్లైఓవర్ మీద హడావుడి సష్టించిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీస్ సైరన్‌లను ఎవరు వినియోగించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆదివారం రాత్రి స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,250 గ్రాముల గంజాయిని స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు పంపనున్నట్లు చెప్పారు. లా అండ్ ఆర్డర్‌కు ఆటంకం కలిగించేలా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉమెన్ ఎస్‌ఐ అనూష, ఎస్‌ఐ లాం ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ కృష్ణ, పక్కన ఎస్‌ఐలు లాం ప్రసాద్, అనూష

# ఏళ్లు గడుస్తున్నా టిడ్కో ఇళ్లు ఇవ్వరేం !

### -వైసిపి ప్రభుత్వ తీరుపై సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, కార్పొరేటర్ సత్యబాబు మండిపాటు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ఏళ్లు గడుస్తున్నా టిడ్కో ఇళ్ళను ఇంతవరకూ ఇవ్వకపోవటం బాధాకరమని 50వ డివిజన్ కార్పొరేటర్, సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సోమవారం డివిజన్లో పలు ప్రాంతాలు పర్యటిస్తూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టిన బాధితులు తమ సమస్యలను బోయి సత్యబాబు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్ల క్రితం డిడిలు కట్టిన పేదలకు ఎప్పటికి ఇళ్లు ఇస్తారో కూడా తెలియని విధంగా ప్రభుత్వ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. అప్పులు చేసి రూ.25 వేల నుంచి లక్ష వరకూ డబ్బులు కట్టిన పేదలకు ఇళ్లు ఇవ్వకుండా మోసగించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలందరికీ ఇల్లు కట్టిస్తామని రూ.35 వేలు చొప్పున బలవంతంగా కట్టించుకుని, నేటికీ ఇల్లు ఇవ్వకపోవడం అన్యాయమని తెలిపారు. కొండ ప్రాంతంలో ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేస్తామని ఐదు సంవత్సరాలుగా చేయకుండా మోసగించడం సరికాదన్నారు. ఈ పర్యటనలో అప్పారావు, రమణ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సత్యబాబు

# నూతన ఆస్పత్రి భవనం ప్రారంభం

**ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.3.40 కోట్లతో నిర్మించిన 50 పడకల నూతన భవనాలను ఎమ్మెల్యే రక్షణనిధి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రేగళ్ల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు 50 పడకలతో ఉన్న ఆసుపత్రిని మరో 50 పడకలతో రోగులకు అందుబాటులో తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎప్పటినుండో వంద పడకల ఆసుపత్రి చేయాలని రోగుల నుండి వస్తున్న డిమాండ్‌ను దష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధులు మం జూరుచేసి తక్కువ టైంలో భవనాల నిర్మాణం చేట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ఇదే ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధికి సంబంధించిన డయాలసిస్ సెంటర్‌ని కూడా నిర్మించి రోగులకు అందుబాటు తీసుకొచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దునున్న తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి పేద, మధ్యతరగతి రోగులు అధికంగా వస్తున్నారని, వారందరికీ వైద్యసేవలను సకాలంలో అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గార్గేయ, తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ గతం కస్తూరి బాయి, జడ్పిటిసిలు రామచంద్రారెడ్డి, భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి, విస్సన్నపేట ఎంపీపీ పిల్లి వనజాక్షి, పిఎసిఎస్ అధ్యక్షులు కలకొండ రవికుమార్, బండి రవి, కమిషనర్ బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి భవనం ప్రారంభించిన ఎంఎల్‌ఎ రక్షణ నిధి

## 21న మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**ప్రజాశక్తి - కొండపల్లి :** విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని పెంచడానికి తోడ్పడేలా 33 సంవత్సరాలుగా జరుపుకుంటున్న చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ 21 గురువారం మండల స్థాయిలో జరగనున్నట్లు కొండపల్లి జన విజ్ఞాన వేదిక పట్టణ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల స్థాయి పోటీలు 21న ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ జాక్సన్ కళాశాలలో జరుగుతాయని తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాల స్థాయిలో 8 9 10 తరగతులలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు ఈ మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులను సకాలంలో ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యేలా సహకరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరారు.

## ఇవిఎంలపై అవగాహన

**ప్రజాశక్తి - కంచికచర్ల :** ఎన్నికల్లో ఓటు వినియోగించేందుకు ఇవిఎంలపై రెవెన్యూ సిబ్బంది ఓటర్లకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని బత్తినపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఇవిఎంలపై అవగాహన కల్పించారు. మండలం డిప్యూటీ తహశీల్దార్ షేక్ నాగులు మీరా పాల్గొన్నారు. ఓటర్లు ఈవీయంల గురించి తెలుసుకొని, ఎన్నికల్లో ఇవిఎంల ద్వారా ఓటు హక్కు ఎలా విని యోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒలు రమేష్ పాల్గొన్నారు.

బహుమతులందుకుంటున్న విజేతలు

## విజేతలకు బహుమతులు

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** ఎపిఎస్‌ఆర్‌టిసి జగ్గయ్య పేట డిపో పరిధిలోని వైరా, పెనుగంచిప్రోలు రూట్లలో ప్రయాణించిన ప్రయాణికులకు ఈనెల 14న డ్రా నిర్వహించారు. డ్రాలో విజేతలకు సోమవారం జగ్గయ్యపేట పట్టణ సిటీ సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక డిపో మేనేజర్ యమ్. రఘురామ్ సమక్షంలో జగ్గయ్య పేట బస్ స్టేషన్‌లో ప్రయాణీకులు, ట్రాఫిక్ సిబ్బంది మరియు విద్యార్థుల సమక్షంలో బహుమతులు పంపిణీ చేశారు. వైరా రూట్‌లో ప్రథమ బహుమతి జి.సత్యవతి, జగ్గయ్యపేట రూట్‌లో ద్వితీయ బహుమతి కె.రవి, జగ్గయ్య పేట వాస్తవ్యులకు దక్కింది. పెనుగంచిప్రోలు రూట్‌లో ప్రథమ బహుమతి పెనుగంచిప్రోలు వాస్తవ్యులు డి.ఆంజనేయులుకు, ద్వితీయ బహు మతి బి.సాంబ శివరావు విజయవాడ వాస్తవ్యు లకు దక్కింది. ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగులు, డిపో మేనేజర్ సిటీ సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపల్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆరోగ్యశ్రీ సచివాలయాల్లో లైవ్

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్‌గా మెగా ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల 10 సచివాలయాల్లో కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో కూడా లైవ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. సచివాలయాలలో సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక మెప్మా మహిళలు, ఆశా కార్యకర్తలు,గౌరవ కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ఏఇ.సాయి గణేష్, అకౌంటెంట్, ఇరువురు సీనియర్ అసిస్టెంట్లు, మెప్మా సిఎంఎం, సిఇ, ఆర్‌ఎస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె

- ఏడో రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె
- పలు పార్టీ నాయకుల సంఘీభావం

బంటుమిల్లిలో..

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** అంగన్‌వాడీ కార్యకర్తలను రోడ్లు ఎక్కించిన ప్రభుత్వాలకి పతనం తప్పదని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ మచిలీపట్నం ప్రాజెక్టు ఆధ్యక్ష ,కార్యదర్శులు సి హెచ్ నాంచారమ్మ, పి.రెజీనా రాణి లు స్పష్టం చేశారు. అంగన్ వాడీలు తమ న్యాయ మైన డిమాండ్స్ పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె సోమవారానికి 7 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సి హెచ్ నాంచారమ్మ .పి.రెజీనా రాణి లు మాట్లాడుతూ శాంతి యుతంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం తమను అణచి వేత గురి చేసే నిర్ణయాలు తీసుకోవడం శోచనీయమన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోగా అంగన్వాడి కేంద్రాలను,రెవెన్యూ సచివాలయం సిబ్బంది ద్వారా తెరిపించాలని దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టి తెరిపించడం చట్ట విరుద్ధం అన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు లింగం ఫిలిప్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, సిఐటియు నాయకులు బూర సుబ్రహ్మణ్యం,సి హెచ్ జయరావు లు సంఘిబావం తెలిపారు. ఈ సమ్మెలో లక్ష్మి, అంజలి, విజయశ్రీ , సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత. పలువురు అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల వద్దకు టిడిపి నాయకులతో కలిసి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ వచ్చారు. ఈ సందర్భంగా సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు బండి ఆదిశేషు ధోని, సహదేవుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కరిముల్లా, టిడిపి నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పండే రాఘవ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, ఏ నాగమణి, కే పాములమ్మ, గాదె సుశీల సువర్ణ రాణి కె విజయరాణి తదితరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెను అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సోమవారం ఉద్ధతం చేశారు. కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్నంగా నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లం వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు బేతా శ్రీనివాసరావు, పిల్లి మహేష్, అంగన్వాడీ సంఘం నాయకులు రమాదేవి, సాంబ, లక్ష్మి, సిఐటియు నాయకులు బెజవాడ తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు. గన్నవరంలో అంగన్వాడీలు చేపట్టిన ఉద్యమం నిర్వహణకు సివిల్ సప్లై ముఠా వర్కర్స్ యూనియన్ గన్నవరం ఎం ఎల్ సి పాయింట్ అద్యక్ష కార్యదర్శులు గండికోట పల్లయ్య, ఓం శంకర్, నాయకులు రాంబాబులు రూ. 2వేలు సాయంగా సోమవారం అందజేశారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు ప్రాజెక్టు ఆఫీస్ ముందు అంగన్వాడి వర్కర్స్ చేస్తున్న సమ్మెకు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ, తెలుగుదేశం పార్టీ కంకిపాడు మండల మాజీ ఎంపీపీ దేవినేని రాజా, ఈడుపుగల్లు సర్పంచ్ పంది పాటి.ఇందిర, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కొండా నాగేశ్వరావు, టీడీపీ కంకిపాడు గ్రామ అధ్యక్షులు, చాలవాదిరాజ, తెలుగు యువత ఉపాధ్యక్షులు ఏనుగు జయ ప్రకాష్,తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పాడ త్రిమూర్తులు, తాడంకి నరేష్, ఎస్. బాలగంగాధర్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కంకిపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు నళినికుమారి ప్రసన్న, కనక రత్నం, విజయలక్ష్మి కాలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** అంగన్‌వాడీలు ఐసిడిఎస్ ఆఫీస్ దగ్గర నుంచి బంటుమిల్లి బస్టాండ్ వరకు ప్రదర్శనంగా వెళ్లి మనోహరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, రైతు సంఘం మండల కార్యదర్శి అజయ్ ఘోష్, బంటుమిల్లి, కృత్తివెన్నుకు చెందిన అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు. **పామర్రు:** అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని జనసేన నాయకులు తాడిశెట్టి నరేష్ జనసేన మండల నాయకులు, వీర మహిళలు సందర్శించి మద్దతు ప్రకటించారు. అనంతరం తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకులు పొదిలి లలిత తదితరులు శిబిరాన్ని సందర్శించి వారి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు కే ఉమారాణి, కార్యదర్శి సువర్ణలత, ప్రాజెక్ట్ నాయకులు రత్నశ్రీ.పద్మవాణి, జ్యోతి, చిన్నారి సిఐటియు నాయకులు ఓ గంగాధర్ ప్రసాద్. ఐ రాజు. ఎం విల్సన్. కే నాగభూషణం. యం శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడరూరల్:** ప్రభుత్వం అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి పేర్కొన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడిలు చేపట్టిన సమ్మె సోమవారానికి ఏడవ రోజుకు చేరుకుంది. తొలుత అంగన్‌వాడిలు ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఆర్డీవో పద్మావతికి వినతి పత్రం అందజేశారు. గుడివాడ సిపిఎం కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడిలతో వెట్టి చాకిరి చేయించుకుని వారికి కనిస వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ కార్యకక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుడివాడ అధ్యక్షురాలు వై.గీత, కార్యదర్శి టి.వాణి, నిర్మాల, అరుణ, త్రివేణి, కుమారి, విజయలక్ష్మి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి, మొవ్వ :** మొవ్వ ఐసిడిఎస్‌సి డిపిఓ కార్యాలయం ఎదుట ఆందోళన కొనసాగిస్తున్న అంగన్‌వాడీలకు అంగన్ వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.రమాదేవి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం నారాయణరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షుడు కరీముల్లా తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని విజయలక్ష్మి, రాజారత్నం, గంగాభవానీలు ఆందోళనను పర్యవేక్షించారు.

గుడివాడలో...

అవనిగడ్డలో...

గన్నవరంలో అంగన్‌వాడీలకు సాయం అందిస్తున్న దృశ్యం

గన్నవరంలో...

కంకిపాడులో...

మొవ్వలో...

పామర్రులో...

## ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

**ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మహాత్మాగాంధీ జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ పోటీలు ఆకట్టుకున్నాయి. మండల పరిషత్ అభివద్ధి అధికారిణి టి.అనూహ్య ఈ సైన్స్ ఫెయిర్ పోటీలను సోమవారం ప్రారంభించారు. వ్యక్తిగత విభాగంలో జిత్రివేణి (10వ తరగతి శ్రీకాకుళం జడ్పీ హైస్కూల్), గ్రూపు విభాగంలో కేతన జ్యోత్స్న, యారా తేజశ్రీ (10వ తరగతి మహాత్మాగాంధీ జడ్పీ హైస్కూల్ - ఘంటసాల), టీచరు విభాగంలో డి.దత్తాత్రేయ శర్మ ఎస్ఏ (పిఎస్) శ్రీకాకుళం జడ్పి హైస్కూల్ వారు ఉత్తమ ప్రదర్శనలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 20వ తేదీన ఉయ్యూరులో జరగబోయే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో ఘంటసాల మండలం తరపున పాల్గొంటారు. ఎంఈవో-2 మోమిన్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో మండలంలోని హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. హెచ్‌ఎంలు అనుపల్లవి భువనేశ్వరి, తమ్మన వేణుగోపాలరావు, ఇంచార్జ్ హెచ్‌ఎం పోతన లక్ష్మేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

## 5న ఆందోళనను జయప్రదం చేయాలి : సిఐటియు

**ప్రజాశక్తి-గన్నవరం :** సమస్యల పరిష్కారం కోసం వంట ఏజెన్సీ మహిళలూ పోరాటంలోకి రావలసిన సమయం వచ్చిందని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో గన్నవరం డివిజన్ స్థాయి సమావేశం జరిగింది. సంఘ నాయకులు లలిత కుమారి అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. వంట ఏజెన్సీ కార్మికులకు మూడు నెలలుగా బిల్లులు రావడం లేదనీ, అప్పులతో వంట చేసి పిల్లలకు పెడుతున్నారని తెలిపారు. అందరూ నిరుపేద కార్మికులు కావడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతే బయటకు రావడం కష్టమవుతుందన్నారు. అందువల్ల ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఉద్యమంలోకి రావాలన్నారు. వంట ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సమ్మక్క మాట్లాడుతూ.. హైస్కూల్లో వంట చేసేవారికి వేలాది రూపాయలు బిల్లులు రూపేనా ఆగిపోయాయని,

ప్రభుత్వం ఇప్పటికైనా చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వంట ఏజెన్సీ కార్మికుల సమస్యలపై వచ్చేనెల 5వ తేదీన విజయవాడలో జరిగే ఆందోళన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సుధా, సిఐటియు నాయకులుతాతబ్బాయి పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని ధర్నా

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోడ్డున పడ్డ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ చేస్తూ అగ్రిగోల్డ్ బాధితుల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలక్టరేట్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ధర్నాకు సంఘీ భావం తెలిపిన సిపిఐ జిల్లా నాయకులు లింగం ఫిలిప్ మాట్లాడారు. ఈ ధర్నా లో అగ్రిగోల్డ్ బాధితుల యూనియన్ జిల్లా అధ్యక్షులు గగన్, పలువురు అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని వినతి

**ప్రజాశక్తి-కోడూరు :** మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 35 వేల రూపాయల నష్టపరిహారం వెంటనే అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘ నాయకులు కోరారు. సోమవారం కోడూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎస్కె లతీఫ్ బాషా కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తుఫాను వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని కౌలు రైతుల పరిస్థితి దయనీయమని ప్రభుత్వం వారు పంట వేసిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కొండా దుర్గారావు, ఉమ్మడి కష్ణా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సింగోతు నాగేంద్ర రావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## సామాజిక స్పృహ ప్రశంసనీయం

**ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండలం ఎంఆర్సిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మండల ఉపాధ్యాయులు తమవంతు చేయూతనందించారు. చల్లపల్లి మండలంలోని ఉపాధ్యాయుల సహకారంతో సేకరించిన లక్ష రూపాయల నగదును మండల విద్యాశాఖ అధికారి పి. వెంకటేశ్వర్రావు ద్వారా ఉద్యోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నేతలు కైతేపల్లి దాస్, దేవరపల్లి సురేష్ బాబు,కమ్మిలి రవీంద్రప్రసాద్ పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తదితరులు

# విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

**ధర్నాలో యుఇసిడబ్ల్యుయు**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి.నాగేశ్వరరావు**

**ప్రజాశక్తి - విజయవాడ :** పదివేల మందికిపైగా కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విద్యుత్ సంస్థలో దశాబ్ధాల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పరిగణనలోనికి తీసుకోకపోవటం అన్యాయమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి.నాగేశ్వరరావు అన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుణదలలోని ట్రాన్స్‌కో సూపరిటెండెంట్ ఇంజనీం ీ(ఎస్‌ఇ) కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు లకనం రాజు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.విజయరావు, నాయకులు ఎన్.కిరణ్, ఎన్.బాబ్జి, శివయ్య, జి.రాజు, వై.వెంకట్, కె.ఆనంద్, సాజిద్, సునీల్ కుమార్, ఎన్.మురళి పాల్గొన్నారు. అనంతరం ట్రాన్స్‌కో ఎస్‌ఇ, డిస్కం ఎస్‌ఇలకు వినతిపత్రాలు సమర్పించారు.

ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు

# రూ.1.50 కోట్లతో మోపిదేవి ఆలయం అభివృద్ధి

## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**ప్రజాశక్తి - మోపిదేవి :** రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంగా పేరుగాంచిన మోపిదేవి క్షేత్రంలో పలు అభివద్ధి పనులకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.1.50 కోట్లతో చేపట్టిన పుష్కరిణి నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మోపిదేవి మీదుగా జాతీయ రహదారి వెళ్లిన నేపథ్యంలో ఇటు అవనిగడ్డ వైపు, అటు చల్లపల్లి వైపు సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేసిన భారీ స్వాగత ద్వారాలను ప్రారంభించారు. మోపిదేవి దేవస్థానం ప్రాంగణంలో విశ్రాంతి గదుల సముదాయానికి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పుష్కరిణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు ప్రారంభం**

సుబ్రహ్మణ్య షష్టి వేడుకలను ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రారంభించి స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. తొలుత ఆలయ మర్యాదలు, పూర్ణకుంభంతో మంత్రికి దేవస్థానం సిబ్బంది స్వాగతం పలికారు. వేద ఆశీర్వచనం అందించారు. మంత్రి సత్యనారాయణ దంపతులు నాగ పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక దంపతులు, స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, మోపిదేవి దేవస్థానం సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు సూపరిండెంట్ బొప్పన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే వందలాది మంది సతీసమేతంగా షష్టి వేడుకల్లో పాల్గొన్నారు. వేడకల నేపథ్యంలో దేవస్థానం ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేకంగా విద్యుద్దీపాలను అలంకరించారు.

**జనసేనకు టికెట్లు కేటాయించేందుకు సంశయిస్తున్న చంద్రబాబు : మంత్రి**

అనంతరం మంత్రి కొట్టు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో జనసేనకు డిపాజిట్లు కూడా దక్కకపోవడంతో ఆ పార్టీకి సీట్ల కేటాయింపుపై చంద్రబాబు ఆలోచనలో పడినట్లు సమాచారం ఇందన్నారున. జనసేనకు సీట్లు కేటాయించే విషయంలో జాగ్రత్త పడుతున్నట్లు తెలిసిందన్నారు. పొత్తులపై టిడిపి, జనసేన, బిజెపి రోజుకొరకంగా మాట్లాడుతున్నాయన్నారు. పవన్ కళ్యాణ్ వ్యవహార శైలికి తీవ్రంగా తప్పుపట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి టిడిపికి మేలు చేసేందుకు తహతహలాడుతున్నారే తప్ప సొంత పార్టీపై దష్టి పెట్టడం లేదన్నారు. ఎవరు ఎంతమంది కలిసి వచ్చినా వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.

**మహారాజశ్రీ గుంటూరు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**OS 1344/2022**

Between:-
చేపర్తి విశాలక్ష్మీ ...Plaintiff
And
కొంగలీటి రాజు ...Respondent

To,
కొంగలీటి రాజు, S/o పెద్దయ్య, D.No. 222D, రైల్వే క్వార్టర్సు(o), సత్యనారాయణపురం, విజయవాడ, కృష్ణాజిల్లా/ NTR జిల్లా.
o/o Senior Section Engineer, Electrical Dept, Marshing Yard, Upyard (C&W), Vijayawada,

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీకోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కాన మీరు ది.04-01-2024వ తేదిన ఉదయం గం॥ 10-30 ని.ల లగాయతు పై కోర్టు నందు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.

వాయిదా:04-01-2024

**పూనూరి చిన్నారావు,**
**న్యాయవాది నోటరీ,**
**2/3 సంజీవయ్య నగర్, గుంటూరు,**
**సెల్ నెం.9949140737.**

**పబ్లిక్ నోటీసు**
**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి మొవ్వ వారి దివ్యసముఖమునకు**
**ఓ.యస్.నెం.77/2022**

బిట్వీన్:
చన్నగిరి సీతారామాంజనేయులు ...వాది
అండ్
1)పామర్తి సాయిరామ్
2)పామర్తి హేమలత ...ప్రతివాదులు
టు
**1వ ప్రతివాది:-** పామర్తి సాయిరామ్ తండ్రి (లేటు) సోమేశ్వరరావు, డోరు నెం.6-40, 6వ వార్డు పురిటిగడ్డ, చల్లపల్లి మండలము, కృష్ణాజిల్లా.

మీపై పై పేరుగల వాది పైకోర్టు వారి ఎదుట మీ తల్లిగారు వ్రాయించి యిచ్చిన రిజిష్టరు తనఖా బాకీ వసూలు కొరకు దావా దాఖలు చేసినారు. దావా నందు మీకు దావా సమనులు ఈ ప్రకటన ద్వారా అమలు పరచుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.23-01-2024 ఉదయం 10-30 గంటలకు హాజరై మీ వాదన దాఖలు చేసుకొనవలెను. మీరు హాజరు కానిచో మీ పరోక్షమున దావా విచారించ బడునని తెలియజేయడమైనది.

మొవ్వ,
ది.18-12-2023

**ఇట్లు**
**గొల్తి గౌరీశంకర్, యం.కాం.,బి.యల్.,**
**వాది తరుపు అడ్వకేట్,**
**అవనిగడ్డ.**

**BEFORE THE HONOURABLE CHIT REGISTRAR AT GUNTUR**
**Dispute.No. 26 / 2022**

Between:
M/s. KAPIL CHITS ( KOSTA) PVT. LTD., rep. By its Legal Officer, ... Disputant
A N D
Katharu Srinivasa Rao & Others ... Opponents

To
OP.No-3:- Pambala Arun S/o Siddardhi Raju Aged about 38 Years, W/as Police Constable, Intelligence Security, Gollapudi, Vijayawada. R/o D.No.3-187, Ramana Rao Nagar, Panasapadu, Kakinada, East Godavari.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 23.01.2024.

Hence, you are hereby informed to appear before this court on **23.01.2024** at **2.30** P.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

**// BY ORDER OF THE COURT //**
**KASU VENKATA REDDY**
ADVOCATE, GUNTUR
Mobile: 9346983822

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
**O.S.No.19/2022**

Between:
మలిరెడ్డి రాఘవరెడ్డి ...వాది
And
M/s భాస్కర్ మెటల్ ఇండస్ట్రీస్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్ మాటూరి కృష్ణభూషణ్
& 2 others ...ప్రతివాదులు

To,
**D5:** పిన్నమనేని వెంకటేశ్వర చౌదరి
S/o వెంకటాచలం, R/o రుద్రపాక,
నందివాడ మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబరు O.S. 19/2022 లో 5వ Defendant అయిన మీకు శ్రీకోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపర్ ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది.10-01-2024న అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:10-01-2024

**ఇట్లు**
**O.S.A.Sivakumar**
**Advocate**
**Machilipatnam**
మచిలీపట్నం
ది.17-12-2023

**పేరు మార్పు**

నేను కాళ్ళ పంతులు, నివాసం : 23-34-48, మానేపల్లి వారివీధి, జండాచెట్టు దగ్గర, లక్ష్మినగర్, సత్యనారాయణపురం, విజయవాడ.

నా యొక్క పూర్వపు పేరు కాళ్ళ పంతులు **KALLA PANTHULU** ఇప్పుడు నేను నా యొక్క పాతపేరు నుండి కొత్తగా మార్పు చేసిన తర్వాత చల్లా ఆదినారాయణ S/o చల్లా శేషయ్య శర్మ **(CHALLA ADINARAYANA, S/O CHALLA SHESHAIAH SHARMA)** నేటి నుండి నా పేరును పైన తెలిపిన విధంగా (అనగా **CHALLA ADINARAYANA** గా పిలవబడును). పుట్టినతేది : 15-11-1939 గా మార్పు చేయవలెను.

**పేరు మార్పు**

నా పేరు బోల్లవరపు భాస్కర్ S/o బోల్లవరపు సుధాకర్, నివాసం : డోర్ నెం. 33-22-13/ఎ, విశాలాంధ్ర ప్రెస్ రోడ్డు, చుట్టుగుంట, మారుతీనగర్, విజయవాడ. తెలియజేయునది ఏమనగా..

నా పూర్వపు పేరు **బోల్లవరపు భాస్కర్** (BOLLAVARAPU BHASKAR) నుండి **హ్రిదాన్ బోల్లవరపు (HRIDAAN BOLLAVARAPU)** గా మార్పు చేయడమైనది. నేటి నుండి నా పేరును **HRIDAAN BOLLAVARAPU**
S/o Bollavarapu Sudhakar గా పిలవబడును.

**IN THE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE KRISHNA AT:: MACHILIPATNAM**
**G.W.O.P.No.98/2023**
(in the matter of the minor Nukala Tanush Satya Sreyan and Nukala Dishita Lahini a/a 11 years and 8 years)

Between:
Nukala Usha ...Petitioner
And
Nukala Madhusudhana Rao
S/o Satyanarayana, Software Engineer, R/o 103, Coley Avenue, Reading RG16FL, United Kingdom. ...Respondent

పై నెంబరు ను పిటీషనరు మైనరు పిల్లలు అయిన నూకల తనుష్ సత్య శ్రేయాన్ మరియు నూకల దిషిత లాహినిలకు పిటీషనరును గార్డియాన్ గా నియమించుటకు పై నెంబరు పిటీషన్‌ను దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు వున్న యెడల ది.03-01-2024న ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టువారి యెదుట హాజరై మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ తెలియజేసుకొనవలెను. లేని యెడల ఎవరికి ఎట్టి ఆక్షేపణలు లేవని తీర్మానించ బడును.

**(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)**
వాయిదా తేది:03-01-2024
మచిలీపట్నం,
ది.18-12-2023

**సోడిశెట్టి బాలాజీరావు**
**పిటీషనరు తరపున న్యాయవాది**
**మచిలీపట్నం.**

# జిల్లాస్థాయి స్పందనలో 134 అర్జీలు

**ప్రజాశక్తి - విజయవాడ :** అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతప్తి చెందేలా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి 61, పోలీస్ శాఖకు సంబంధించి 20, మునిసిపల్, పట్టణాభివద్ధి-10, డీఆర్‌డీఏ-12.. ఇలా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 134 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ అర్జీలను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా ప్రత్యేకంగా దష్టిసారించి.. క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని అమలుచేస్తోందని.. ఈ కార్యక్రమం అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు అధికారులు కషిచేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

# స్పందనలో 11 దరఖాస్తులు

**ప్రజాశక్తి - విజయవాడ :** నగరపాలక సంస్థ ప్రధమ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 11 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ పరిధిలోని సమస్యలను అర్జీ రూపంలో కార్పొరేషన్ అధికారులకు సమర్పించగా, సంబంధిత అధికారులు ఆ సమస్యకు సత్వర పరిష్కారం వస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి నాలుగు, టౌన్ ప్లానింగ్ నాలుగు, రెవెన్యూ రెండు, పిఒయుసిడి 1 మొత్తం కలిపి 11 అర్జీలను ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, అడిషనల్ కమిషనర్ (జనరల్) కె. శకుంతల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి, సిటీ ప్లానర్ జీవిజీఎస్‌వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) వెంకటలక్ష్మి, పిఓయుసిడి రోహిణి, ఏడిహెచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భద్రత

**(మొదటి పేజీ తరువాయి)**

కృష్ణాజిల్లాలో 17 ప్రైవేట్ ఆసుపత్రులు, ఒక ప్రభుత్వ ఆసుపత్రి, 6 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఒక ఆయుర్వేద ఆసుపత్రితో కలిపి మొత్తం 70 ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు అందుతున్నాయని తెలిపారు. 2019 ఏప్రిల్ నుంచి 2023 డిసెంబర్ 17వ తేదీ వరకు చికిత్సలు సర్జరీలు మొత్తం 2,01,133 జరిగాయని, ఇందుకోసం 447 కోట్లా 27 లక్షల 16 వేల 145 రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జాషువా, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, డిసిహెచ్ఎస్ పి.శ్రావణ్ కుమార్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

# ఛాంపియన్‌షిప్ ట్రోఫీ ఎస్ఆర్‌జిఇసి కైవసం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల క్రీడ విభాగం విద్యార్థినులు జే.ఎన్.టి.యు.కే. కాకినాడ పర్యవేక్షణలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ, సూరంపాలెం నిర్వహించిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలలో ఛాంపియన్ షిప్ ట్రోఫీ ని పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. ఈ నెల 16, 17 వ తేదీలలో జే.ఎన్.టి.యు.కే. కాకినాడ నిర్వహించిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలలో తమ కళాశాల విద్యార్థిని లు గ్రేస్ విజయ 800 మీటర్లు, కే.అనిత జావెలిన్ త్రో మరియు డిస్కస్ త్రో, కే.పూజిత షాట్ పుట్ లలో బంగారు పతకాలను సాధించారన్నారు. నిఖిత 10 కి.మీ. మరియు 1500 మీటర్ల పరుగులలో రజత పతకాలు పొందగా, నిఖిత 4x400 మీటర్ల రిలే పరుగులో నిఖిత, అనిత, గ్రేస్ విజయ, మరియు ఉమా మహేశ్వరి లు కాంస్య పతకాన్ని పొందారన్నారు. ఉమా మహేశ్వరి లాంగ్ జంప్ లో కాంస్య పతకాన్ని గెలుచుకుని, పాయింట్ల పట్టికలో అత్యధికంగా 29 పాయింట్లతో అగ్ర స్థానం లో నిలిచి జే.ఎన్.టి.యు.కే. అంతర్ కళాశాలల మహిళల అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ ని కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పురుషుల విభాగంలో విజయ్ వర్మ 5 కి.మీ. పరుగులో బంగారు పతకాన్ని, 800 మీటర్ల పరుగులో రజత పతకాలను పొందారన్నారు. అంతేకాకుండా క్రీడాకారిణి గ్రేస్ విజయ శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ తరపున అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయాల 400 మీటర్ల ట్రాక్ పోటీలకు జే.ఎన్.టి.యు.కే. కాకినాడ కు ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. శివ శంకర్ తెలిపారు. విజేతలను కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి, నాగేశ్వరరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ (ఇం.) సత్యనారాయణ, కో సెక్రటరీ, కరస్పాండెంట్ రామకృష్ణ అధ్యాపకులు తదితరులు అభినందించారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిధిలోని పాగోలు పంచాయతీ శివారు మేకావారిపాలెం లోని నజరేయుడు ప్రార్ధన మందిరంలో ఆదివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను పాస్టర్ అల్లంశెట్టి ఇర్మీయా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సండే స్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన సండే స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందించారు. అలాగే సంఘంలోని వద్దులకు సంఘం తరపున వస్త్రాలు అందించారు. సామాజిక సేవకర్త శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆర్థిక సహాయంతో అందించిన 40 రగ్గులను పంపిణీ చేశారు. శ్రీజా ఇండస్ట్రీస్ తరపున అందించిన భారీ కేకును శ్యామ్ కిషోర్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావులు కట్ చేశారు.

ఏసు క్రీస్తు బోధనలతో శాంతి సహనం లభిస్తాయని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా సోమవారం సాయంత్రం జరిగాయి. ఈ సందర్భంగా లక్ష్మీపురం, చింతలమడ, శ్రీనగర్, పాత మాజేరు, కొడాలి, చల్లపల్లి గ్రామాలకు చెందిన 70 మంది నిరుపేద వద్దులు, వితంతువులకు ఐవీఎం సురేష్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు బహుకరించారు. చల్లపల్లి ఎస్ఐ సీహెచ్ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్ : మానవులు ఎప్పుడూ ప్రేమ,కరుణ,క్షమను కలిగి ఉండాలని ఏసు క్రీస్తు చేసిన బోధనలు విశ్వ మానవాళికి అనుసరణీయమని బెరాకా మినిస్ట్రీస్ డైరెక్టర్ దైవ సేవకులు కిరణ్ పాల్ అన్నారు. మచిలీపట్నం మీడియా ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానికి డీఈవో కార్యాలయ మీటింగ్ హాల్లో వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు. దైవసేవకులు కిరణ్ పాల్, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం సభను జయప్రదం చేయాలి : టిడిపి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : యువగళం-నవశకం"బహిరంగ సభకు జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు రైతులు భారీగా తరలిరావాలని కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నారాయణ రావు మాట్లాడుతూ నారా లోకేష్ జనవరి 27 తారీఖున చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుండి ప్రారంభించారని,ఈ నెల 20 తేదీన విజయనగరం జిల్లా పోలేపల్లి గ్రామంలో ముగింపు సభ ఏర్పాటు చేసారన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధ రావు, కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, యార్లగడ్డ సీతారామయ్య, రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్: నారా లోకేష్ యువగళం విజయోత్సవ సభను జయప్రదం చేయాలని తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి సోమవారం పిలుపునిచ్చారు.

# రహదారుల ఆక్రమణలతో ప్రమాదాలు

రోడ్డుపైనే పోసిన కంకర

ప్రజాశక్తి-పెడన : మండల పరిధిలోని పెనుమల్లి పంచాయతీ లోని ప్రభుత్వ స్థలాలు, రోడ్డు మార్జిన్లు ఆక్రమణకు గురవుతున్నయి. గ్రామంలోని కొందరు నాయకులు ఆక్రమదారులకు అండగా ఉండటంతో రోడ్ల మార్జిన్ లో కూడా ఆక్రమించుకుని పలు వ్యాపారాలను చేస్తున్నారు. పెడన నుంచి పెనుమల్లి వెళ్లే రహదారిలో పెనుమల్లి గ్రామం ముఖద్వారం వద్ద కంకర, ఇసుక లారీలతో డంప్ చేస్తున్నారు. వీటిని వ్యాపారం నిమిత్తంగా పలు కట్టడాలు నిర్మించుకుని వారికి విక్రయి స్తున్నారు. అయితే వీటిని డంప్ చేసిన ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## చర్చికి యార్లగడ్డ రూ.లక్ష సాయం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం అజ్జంపూడి సీఎస్ఐ చర్చి నిర్మాణానికి తెదేపా నియోజకవర్గ ఇన్ ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు రూ.లక్ష ఆర్థిక సాయంగా అందజేశారు. ఈమేరకు నగదును పరిశుద్ధ యోహాను సీఎస్ఐ చర్చి సంఘ పెద్దలకు వెంకట్రావు సోమవారం అందించారు. దాత యార్లగడ్డకు సంఘ పెద్దలు, విశ్వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న రిటైర్డ్ ఐజి ప్రభాకరరావు

# చదువుతోనే అభ్యున్నతి సాధ్యం : రిటైర్డ్ ఐజి

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : చదువులో రాణించడంతోనే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించగలరని రిటైర్డ్ ఐజి జొన్నలగడ్డ ప్రభాకరరావు అన్నారు. హనుమాన్ జంక్షన్లో దుట్టా కృష్ణమూర్తి బందావన్ గార్డెన్స్‌లో కాపు వనసమారాధన ఘనంగా జరిగింది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత మారుబోయిన కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిలుగా రిటైర్డ్ ఐజి జొన్నలగడ్డ ప్రభాకరరావు, శ్రీ సిద్దార్థ ఇన్ ఫ్రాటెక్‌సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బండారు నరసింహ రావు, తెలగ,బలిజ, కాపు జేఏసీ దక్షిణ భారత కన్వీనర్ దాసరి రాము, సినీ నటులు వడ్డినాగ మహేష్, వైఎస్సార్ సీపీ సినియర్ నాయకులు డాక్టర్ దుట్టా రామ చంద్రరావు, వ్యాపారవేత్త నూలు నరసింహారావు, జనసేన నాయకులు చలమల శెట్టి రమేష్ బాబు హాజరయ్యారు. హనుమాన్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లోని కాపులు వేలాదిగా తరలివచ్చారు. రోజంతా ఆత్మీయ పలకరింపులు, ఆటపాటలతో కోలాహలంగా సాగింది. ఏలూరు జిల్లా గుండుగొలనుకు చెందిన అన్నదమ్ములు రాళ్లపల్లి జగత్ సాయి, వసంత్ కుమార్ లు ఒకేసారి సివిల్ సర్వీస్ -2020 పరీక్షల్లో ఆలిండియా ర్యాంకులు సాధించి ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ క్యాడర్ లో ఐఎఎస్, ఐపీఎస్ అధికారులుగా పనిచేస్తుండటంతో వారి తల్లిదండ్రులు రాళ్లపల్లి భీమేశ్వరరావు, అనసూయలకు అతిథుల చేతుల మీదగా ఘనంగా సత్కరించారు. దుట్టా శమంతకమణి నేతృత్వంలో పోటీలు నిర్వహించి, విజేతలకు అతిథుల చేతుల మీదగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పన కనకదుర్గా ప్రసాద్,అడపా అంజిబాబు,దుట్టా శివన్నారాయణ, మారుబోయిన కోటేశ్వరరావు,బండారు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బారికేడ్లు తొలగించడంతో ఉద్రిక్తత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం లోని స్థానిక రాజాగారి సెంటర్లో ఏర్పాటు చేసిన భారీకేడ్లు వెంటనే తొలగించాలని అనేకమార్లు ప్రభుత్వానికి, అధికారులకు వినతి పత్రం ఇచ్చినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో సోమవారం మచిలీపట్నం జనసేన పార్టీ జనసేన ఇంచార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో వాటిని తొలగించారు. జనసేన పార్టీ తరపున గతవారం జిల్లా ఎడిషనల్ ఎస్పీకి, కలెక్టర్ కి వినతిపత్రాలు ఇచ్చామని రామకృష్ణ తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అధికారులు ఎటువంటి యాక్షన్ తీసుకో పోవడంతో జనసేన నాయకులతో కలిసి స్వయంగా బార్గెట్లను తొలగించామన్నారు. అయితే భారీకేడ్లు తొలగించడంవల్ల పోలీసులు వారిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్ల కు తరలించారు. అరెస్టు అయిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్, పి వీ ఫణి కుమార్,గల్లా తిమోతి, కొట్టే వెంకట్రావు, పినిశెట్టి కుమారి లింగ ఫిలిప్ తదితరులను ఆర్ పేట పోలీసులు అరెస్టు చేసి తపసి పూడి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు తరలించారు.

## ఆర్‌టిసి బస్సులను కండిషన్‌లో ఉంచాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపో ద్వారా నడుస్తున్న బస్సులు కండిషన్ లో ఉంచి ప్రయాణికుల ప్రాణాలకు భరోసా ఇవ్వాలని జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల.. అంబేద్కర్ జిల్లా డిపిటిఓ వాణిశ్రీ కి వినతి పత్రం అందజేశారు. సోమవారం డిపోలో తనిఖీ నిర్వహించేందుకు వచ్చిన వాణిశ్రీకి డిపో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం చల్లపల్లి మండలం మేక వారి పాలెం వద్ద అవనిగడ్డ నుండి విజయవాడ కరకట్ట బస్సు ప్రమాదానికి గుర్తైందని, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టమేమి జరగకున్నప్పటికీ ఆ ప్రమాదం తీవ్రత ప్రయాణికులను తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. డిపోలో బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతుండడం చూస్తుంటే బస్సుల కండిషన్ను సక్రమంగా లేనట్లు తెలుస్తోందన్నారు. అదేవిధంగా కొన్ని బస్సులలో ఫస్ట్ ఎయిడ్ కిట్లులు కూడా లేకపోవడం విచారకరమన్నారు.అందువల్ల అధికారులు స్పందించి బస్సులను పూర్తి కండిషన్లో పెట్టి ప్రయాణికుల ప్రాణాలకు భరోసా కల్పించే విధంగా బస్సుల నిర్వహణ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ కోరారు.

## ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎమ్), ఓటర్ వేరిఫియబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్(వివి పాట్)లపై అవగాహన కల్పించేందుకు పలువురికి వాటిపై ఉన్న అపోహలను తొలగించేందుకు గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. చల్లపల్లి మండలం, లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామానగరంలో సోమవారం ఈవీఎంలో ఓటు ఎలా వేయాలి, వేసిన ఓటు అదే గుర్తుకు పడిందా... లేక వేరే గుర్తుకు పడిందా... అనేది వివిపాట్ మిషన్లో ఎలా చెక్ చేసుకోవాలి అనే అంశాలపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి సందేహాలు అధికారులను అడిగి నివతి చేసుకున్నారు. అధికారులు కూడా ప్రజలకు ఒకటికి రెండుసార్లు వివరించి చెబుతున్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుంచి 2024 జనవరి 20వ తేదీ వరకు 38 రోజులపాటు ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. సదస్సులో చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణమోహన్, రామానగరం వీఆర్ఓ కిరణ్ కుమార్, నాగయలంక తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

## కంచికచర్లలో సైన్స్ ఎక్స్‌పో

సైన్స్ ఎక్సపో పరిశీలిస్తున్న ఎంఇఒ

**ప్రజాశక్తి - కంచికచర్ల :** కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సోమవారం మండల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టుల్ని డిస్‌ప్లే ప్రదర్శించారు. వీటిల్లో ప్రతిభ కనబరిచిన వాటిని గుర్తించి జిల్లా లెవల్‌కు పంపించనున్నట్లు ఎంఇఒ బి.బాలాజీ తెలిపారు. ఉపాధ్యాయులకు కూడా ఈ ఎగ్జిబిషన్ కాంపిటీషన్ పాల్గొనే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల నుండి ఇద్దరినీ సింగిల్స్ నుండి ఇద్దరినీ డబల్స్ నుండి ఇద్దరు విద్యార్థుల్ని మొత్తం మండల నుంచి ఆరుగురిని ఎన్నిక చేసి జిల్లా స్థాయిలో ప్రదర్శన పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక యుగంలో విద్యార్థులు చదువుతో పాటు సైన్స్ ఎగ్జిబిషన్‌లో కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి ప్రతిభ కనబరచటంతో పాటు తద్వారా మంచి ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

వేడుకల్లో భాగంగా భోజనాలు

**విజయవాడ రూరల్ :** ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజషన్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 14వ సెమీ క్రిస్మస్ వేడుకలు విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతమైన రాజారాజేశ్వరిపేటలో ఘనంగా ముగిశాయి. ఐదు రోజులుగా సింగ్‌నగర్, కొత్తపేట, గుణదల, కష్ణలంక ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో మేనేజింగ్ ట్రస్టీ ఆర్.నందకిశోర్, అధ్యక్షురాలు ఆర్.తనూజరాణి సందేశాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ క్రిస్మస్‌ను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తమ ట్రస్ట్ ద్వారా జరిగిన ఈ వేడుకల్లో వాలంటీర్ల సేవలను కొనియాడారు. ఈ సెలబ్రేషన్స్ జరిగిన అన్నిచోట్ల నిరుపేదలకు భోజనం, చీరలు, లుంగీలు, దుప్పట్లు, వంట సామాగ్రిని పంపిణీచేశారు. పిల్లలకు దుస్తులు, క్రిస్మస్ ట్రీస్, స్టార్స్, నోట్ బుక్స్, షఉస్, స్వీట్లను అందజేశారు. సంవత్సరాలుగా తమ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు అనేక రూపాల్లో సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు.

**నందిగామ :** నందిగామపట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్స్‌లో సోమవారం నాడు కేశినేని ట్రస్ట్ చైర్మన్, టిడిపి నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని) సహకారంతో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గ పాస్టర్స్ గ్రాండ్ సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ సెలబ్రేషన్లో క్రిస్మస్ సందేశకులు రెవ. డాక్టర్ సిహెచ్ దైవ ప్రకాష్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు స్వామిదాస్, నియోజకవర్గ పాస్టర్లు, టిడిపి ఎస్‌సి సెల్ నేతలు, మహిళా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన వారోత్సవాలపై అవగాహన

**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం:** డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం జాతీయ ఇంధన వారోత్సవాలు సందర్భంగా ప్రభుత్వ కొండపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డిప్యూటి సెక్రటరీ యమ్.సుశీల అవగాహన సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భముగా డిప్యూటి సెక్రటరీ యమ్.సుశీల ప్రసంగిస్తూ డిసెంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎనర్జీకన్సర్వేషన్ అంశంపై వక్తత్వ, పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బి. ఉషారాణి 10 వ తరగతి ప్రథమ, సి.హెచ్. భార్గవి 9వ తరగతి ద్వితీయ, యస్.కె. షఫీనా 10వ తరగతి తతీయ బహుమతి, సాయి గౌతమి 9వ తరగతి కన్సోలేషన్ బహుమతి సాధించారు. డీప్యూటీ సెక్రటరీ యమ్.సుశీల, కొండపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయురాలు పద్మలత బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ మేనేజర్ బి.హరి ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ ఫుడ్ ప్యాలెస్ రెస్టారెంట్ ప్రారంభం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** విజయవాడ అంటే తనకు చాలా ఇష్టమని, ఇక్కడి ప్రజలు ఎంతో మంచివారని సినీ నటి, జబర్దస్త్ ఫేమ్ అనసూయ బరద్వాజ్ అన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని బెంజిసర్కిల్ సమీపంలో ఉన్న సబ్ రిజిస్టార్ ఆఫీసు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యునైటెడ్ ఫుడ్ ప్యాలెస్ రెస్టారెంట్‌ను సోమవారం ఉదయం అనసూయ బరద్వాజ్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను చూసేందుకు భారీగా తరలి వచ్చిన అభిమానులతో ఆమె కొద్దిసేపు ముచ్చటించి సందడి చేశారు. తనకు ఆకు కూరలంటే ఎంతో ఇష్టమని చెప్పారు. రాజమండ్రి వారి ఒరిజినల్ రోజ్ మిల్క్ ఇకపై యునైటెడ్ ఫుడ్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో లభిస్తుందని పేర్కొన్నారు. తన చిత్రాలను ఆదరిస్తున్న అభిమానులకు ఆమె కతజ్ఞతలు చెబుతూ తనపై చూపుతున్న అభిమానానికి తాను ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. కొత్తగా ప్రారంభించిన యునైటెడ్ ఫుడ్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో సరికొత్త వెజ్, నాన్‌వెజ్ రుచులను ఆస్వాదించాలని అందరికీ అందుబాటు ధరల్లో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎల్.ప్రశాంత్‌కుమార్, ఎల్.శ్రీదేవిలను అనసూయ బరద్వాజ్ అభినందించారు. రెస్టారెంట్ నిర్వాహకులు వారి కుటుంబ సభ్యులతో కలిసి రెస్టారెంట్‌లో విందు ఆరగించారు. అభిమానుల కోరిక మేరకు తాను నటించిన చిత్రాల్లోని పాటలకు స్టెప్పులు వేసి డైలాగులు చెబుతూ కొద్దిసేపు సందడి చేశారు. రెస్టారెంట్‌లో రూపొందించిన ఇంటీరియర్ డెకరేషన్ ఆకర్షణగా నిలిచింది.

# నేటి నుండి బాలోత్సవ్ పిల్లల పండుగ

**మూడు రోజులు అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు**
**- పోటీల్లో పాల్గొననున్న పదివేల మంది విద్యార్థులు**
**- పోటీల నిర్వహణకు తొమ్మిది వేదికలు**

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** అమరావతి బాలోత్సవం 6వ పిల్లల పండగ మంగళవారం నుండి మూడు రోజుల పాటు జరుగనుంది. పోటీల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. గతం కన్నా ఈ ఏడాది అత్యధికంగా రిజిస్ట్రేషన్స్ పెరగడం, పాల్గొనే విద్యార్థులు కూడా పది వేల మందికి ఉండటంతో ఈసారి పెద్ద ఎత్తున పోటీలను నిర్వహించనున్నారు. మొగల్‌రాజపురంలోని సిద్దార్థ ఆడిటోరియం, ఆర్ట్స్ కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌తో పాటు మొత్తం తొమ్మిది వేదికలను ఏర్పాటుచేశారు.. మంగళవారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్ బాలోత్సవ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. బాలోత్సవంలో 39 ఎకడమిక్, 16 కల్చరల్ మొత్తంగా 55 ఈవెంట్స్‌లో పోటీలు జరుగనున్నాయి. బాలోత్సవం జరిగే ప్రధాన వేదికకు భారత దేశం గర్వించే వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మవిభూషణ్ ఎం.ఎస్.స్వామినాథన్ వేదికగా, కల్చరల్ పోటీలు జరిగే వేదికలకు కళా తపస్వి కె.విశ్వనాథ్, ప్రజా వాగ్గేయకారుడు గద్దర్, ప్రముఖ గాయని వాణి జయరాం, బాలబంధు వెలగా వెంకటప్పయ్య వేదికలుగా నిర్ణయించారు. అకడమిక్ పోటీలు జరిగే ప్రాంగణాలకు విద్యావేత్త, ఎంఎల్‌సి షేక్ సాబ్జి, ఆచార్య కేతు విశ్వనాధరెడ్డి, సాహితీవేత్త ఆవంత్స సోమసుందర్ పేర్లు పెట్టారు.

**నేటి పోటీల వివరాలు :** అకడమిక్ విభాగంలో బెస్ట్ ఫ్రం వేస్ట్, కార్టూన్, కవితా రచన, కథా రచన, వార్తా రచన అంశాలలో పోటీలు జరుగనున్నాయి. కథా విశ్లేషణ, వక్తృత్వం, అంతర్జాలంలో అన్వేషణ, దినపత్రికా పఠనం అంశాలలో జరుగుతాయి. అలాగే కల్చరల్ విభాగంలో జానపదనృత్యం, ఏకపాత్రాభినయం, లఘునాటిక, క్లాసికల్ డ్యాన్స్, దేశభక్తి, అభ్యుదయ గీతాలాపనలో పోటీలు జరుగనున్నాయి.

## సిఎం కాన్ఫరెన్స్‌లో నందిగామ కమిషనర్

**ప్రజాశక్తి - నందిగామ :** ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం అందించే కార్యక్రమాన్ని సిఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ కాన్ఫరెన్స్‌కు నందిగామ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్.జయరాం హాజరయ్యారు. సిఎం మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే 25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభించనుంది. ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న వారికి మళ్లీ డాక్టర్ దగ్గరకు వెళ్లి చెకప్ చేయించుకునేందుకు రవాణా ఛార్జీల కింద రూ.300 చెల్లించడం జరుగుతుంది అని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంతో పాటు కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలోని సుమారు కోటీ 60 లక్షల కుటుంబాల్లో అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

## నేరుగా కౌలురైతులకే నష్టపరిహారమివ్వాలి

వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న కౌలు రైతులు

**ప్రజాశక్తి - కంచికచర్ల :** దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం నేరుగా కౌలురైతుల పేరునే ఇవ్వాలని కౌలురైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో మిచౌంగ్ తుపాన్ వల్ల నష్టపోయిన కౌలు రైతులకు పంట నష్టపరిహారం నేరుగా కౌలు రైతులకు అందించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ ఈ క్రాఫ్ట్ నమోదు కాని రైతులకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో తుపాను వల్ల పూర్తిగా దెబ్బతిని రైతులు కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ క్రాప్ నమోదుకాని ధాన్యం రైతుల పేరునే కొనుగోలు చేయాలన్నారు. అనంతరం స్థానిక వ్యవసాయ అధికారి విజయకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆతుకూరు చెవిటికల్లు గ్రామ కౌలు రైతులు చలమల శ్రీను, కూసు పుల్లారావు, వెంపరాల సుబ్బారావు, దొండపాటి నారాయణరావు, ముద్ర వీరబ్రహ్మం, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** ఈ నెల 16న గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌లో జరిగిన అమరావతి రీజనల్ బ్రెయిన్ బీ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్థ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరచి ప్రథమ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పద్మజ తెలిపారు. లబ్బీపేటలోని కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల పరిధిలోని బైపిసి విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో తమ కళాశాల బైపిసి విద్యార్థిని జి.మౌనిక ప్రథమస్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## నిందితునికి జైలు

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట సర్కిల్ జగ్గయ్యపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెంబర్ 704/2020 యు /ఏ 452 ,324 ,506 ఐ పి.సి నంబర్.1057/ 2021 కేసులో నిందితుడైన షేక్ మొహమ్మద్ జగ్గయ్యపేట పట్టణానికి చెందిన అతనిపై నేరం రుజువైనందున సోమవారం జగ్గయ్యపేట అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎమ్ శోభారాణి నిందితునికి 2 సంవత్సరాలు జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్.ప్రగతి, సిఐ జానకిరామ్, ఎస్ఐ డి.ఆనంద్‌కుమార్, కోర్టు పిసి, ఆరుగురు సాక్షులను కోర్టులో విచారించినట్లు తెలిపారు.

## ఆకట్టుకుంటున్న తెలుగు కార్యక్రమాలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** పది సంవత్సరాలుగా జీ తెలుగులో నిర్వహిస్తున్న ఓంకారం కార్యక్రమాన్ని ఎంతో మంది ఆదరిస్తున్నారని రానున్న కాలంలో ఇంకా ఉన్నతంగా కార్యక్రమాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఛానల్ ప్రతినిధి ప్రియ తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. విలక్షణమైన కార్యక్రమాలను అందిస్తున్న తమ సంస్థ ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలను కూడా అందిస్తూ ఎంతో మంది మన్ననలను పొందుతుందని తెలిపారు. 2003 డిసెంబరు 12 నుండి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పదేళ్లుగా విజయ వంతంగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ దేవిశ్రీతో కార్యక్రమం నిర్వహించేలా ఇప్పటికే ఏర్పాట్లు చేశామని ప్రతి ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు.

## ఉపాధి హామీ కూలి రేట్లు పెంచాలి

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కళ్యాణ్, తదితరులు

**ప్రజాశక్తి - గంపలగూడెం:** ఉపాధి హామీ కూలీలకు రేట్లు పెంచి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కళ్యాణ్ ఆధ్వర్యంలో స్థానిక ఏపీవో వేల్పుల వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతికూలికి రూ.600లు తగ్గకుండా వచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గంపలగూడెం మండలంగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో 200 నుండి 300కు పైగా పని దినాలు కల్పించాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కౌలు రైతుల జిల్లా అధ్యక్షుడు గువ్వల సీతారామిరెడ్డి, కార్యదర్శి ఎం.కుటుంబరావు, సిఐటియు మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు, నాల సత్యం బాబు, మిర్చి రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.